LV Prasad Eye Institute

30 YEARS LVPEI So that all may see

# అనుభవం...

డిసెంబర్ 2017

## రోగినుంచి దృష్టి రాయబారివరకూ



చూపు తగ్గడం మొదలయ్యే సమయానికి 52 ఏళ్ళ రావుల మున్నయ్య రికార్డర్లు, రేడియోలను బాగుచేసి సంపాదించుకునేవారు. పోలియో బాధితుడు మరియు ఒంటరివాడైన ఆయన తన బంధువులమీద పూర్తిగా ఆధారపడవలసివచ్చింది. ఎల్విపిఇఐ దృష్టి సంరక్షకులు ఒకరు ఆయనను నెల్లూరులోని ద్వితీయశ్రేణి కేంద్రం స్వర్ణభారత్ ఐ సెంటరుకు వెళ్ళమని సూచించారు. అక్కడ ఆయన రెండు కళ్ళ శుక్లాలకూ శస్త్రచికిత్స చేసారు. దృష్టి మెరుగుపడటంతో ఎంతో సంతోషిస్తున్న ఆయన తన గ్రామంలో ఎల్విపిఇఐ బృందం నిర్వహిస్తున్న సామాజిక కంటి పరీక్షా కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, శస్త్రచికిత్సలు సూచించినవారికి వ్యక్తిగతంగా సలహాలను ఇచ్చారు. ఆయన అనుకూల ప్రచార ప్రోత్సాహంతో ఆయన గ్రామంనుంచి చాలామంది ఫాలో-అప్ చికిత్సకోసం కేంద్రాన్ని సందర్శించారు. "అన్నిటినీ మళ్ళీ చూడగలుగుతున్నాను, నాకు అది ఎంతో పెద్ద విషయం" అంటారు మున్నయ్య.

## గౌరవప్రదమైన జీవితం గడపగల గౌరి



ఒడిషా ధేన్కన జిల్లాకు చెందిన 32 సంవత్సరాల గౌరి బెహెరా కేవలం ఒక్క కంటిలో పరిమితమైన చూపుతో జన్మించింది. కాలక్రమేణా అదికూడా క్షీణించి, ఆమె కనుగుడ్డు క్రమేణా కుంచించుకుపోయింది. భుబనేశ్వర్‌లోని ఎల్విపిఇఐకి వచ్చినప్పటికి ఆమెకు చూపు పూర్తిగా పోయింది. డా వివేక్ వార్కాడ్ మరియు డా సూర్యస్నత రథ్ 'హాంగ్ బ్యాక్ ఎక్స్‌ట్రాక్యులర్ మసల్ రిసెషన్', 'ఫిక్సేషన్ ఆఫ్ ది గ్లోబ్ టు ది బోనీ వాల్'తో కూడిన ఒక శస్త్రచికిత్సా శృంఖలను ఆమెకు చేసారు. వారి బృందం విజయవంతంగా ఆమె చూపునే కాక, ఆమె ముఖాకర్షణ మెరుగుపరిచేవిధంగా కనుగుడ్డు ఆకృతిని కూడా పునరుద్దరించగలిగారు. ప్రపంచాన్ని చూడగలుగుతున్న గౌరికి ఇది జీవితాన్ని మార్చే అనుభవం. ఇప్పుడు ఆమె గౌరవప్రదమైన జీవితం గడుపుతూ, ఒక మంచి భవిష్యత్తును ఆశిస్తున్నది.






"ఎల్విపిఇఐలో ఉచిత శస్త్రచికిత్సలకొరకు డబ్బు సేకరించడానికై నేనూ, నా స్నేహితురాలు దీపావళి సమయంలో ఒక బేక్ సేల్ నిర్వహించాము. నేహా బేకింగ్ నిపుణురాలు, నేను నిర్వాహకురాలిని. అది ఎంతో శ్రమతో కూడిన పని. కానీ, మేము ఆసుపత్రికి వచ్చి, సంస్థ పునరావాస కేంద్రంలో అందరినీ కలిసినప్పుడు మా సమయం మరియు కష్టం అర్ధవంతమైనదని తెలుసుకున్నాము. భవిష్యత్తులో మరికొన్ని బేక్ సేల్స్ చెయ్యాలని మేము ప్రణాళిక చేస్తున్నాము. ఇవ్వడంలో ఆనందాన్ని మేము అనుభవించాము. ఇతరులు కూడా ఆ అనుభవం పొందుతారని ఆశిస్తున్నాము."

– నిత్య